




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 4 మే, 2025




- తట్ట ఎత్తిన అదనపు కలెక్టర్....
- ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టేందుకే ఇంకుడు గుంతలు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

## పలుగు,పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన కలెక్టర్..

బూర్గంపాడు, సూర్య(మేజర్ న్యూస్) - ప్రతి వర్షపు నీటి చుక్కను వృధా చేయకుండా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. శనివారం మండల కేంద్రమైన బూర్గంపాడులో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా జల్ సంచెయ్ జెన్ భాగీదారి లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని 2వ పేజీలో...



2లో

## జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య


SSC-2025 ఫలితాలలో ప్రభంజనం

561/600 R. జీవనశ్రీ H.T.No. 2531100776
539/600 T. సాయి H.T.No. 2531100074
534/600 B. పూజిత H.T.No. 2531100570
532/600 V. కళ్యాణ్ H.T.No. 2531100764
520/600 M. అలేఖ్య H.T.No. 2531100494
513/600 Sk. జాఫక్ H.T.No. 2531100716
506/600 J. ఉదయ్‌కుమార్ H.T.No. 2531100660

100% ఉత్తీర్ణత
ఈ ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థినీ విద్యార్థులకు, సహకరించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు మా అభినందలు. - మేనేజ్‌మెంట్

చైర్మన్ డా॥ S.పాపారావు MS. FMAS
వైస్‌చైర్మన్ డా॥ S.నాగరాజు MBA

డా॥ శీలంస్ ఎడ్యుకేషనల్ సొసైటి
తెలంగాణ విద్యారణ్య హైస్కూల్
ముస్తఫానగర్, ఖమ్మం. సెల్: 8522833992, 9849250138



మార్కుల రూపంలో చూసినా... గ్రేడుల రూపంలో చూసినా...
విజయాధిపత్య నిత్యవిజేత త్రివేణి

TG SSC -2025 Results

593/600 R Rishika Sree H.No. 2509100893
590/600 Bharath Rathod H.No. 2521138989

587 Ch Madhu Priya, H.No. 2516109632
587 M Nikhil, H.No. 2509109228
587 U Venkata Pranavi, H.No. 2531102365
586 P Greeshma Sai Switha, H.No. 2516109732
586 Y Hanshuja, H.No. 2509101460
586 B Manaswi, H.No. 2509100325
586 Sh Yasmeen, H.No. 2531102764
584 K Sarayu, H.No. 2531102141
583 P Srihitha, H.No. 2521138792
583 Y Geetha Madhuri, H.No. 2509108658
583 T Satwika, H.No. 2509100767
582 S Lakshmi Hasini, H.No. 2509109230
582 G Poojitha Lakshmi, H.No. 2531100972
581 D Karthikeyan, H.No. 2509108894
581 P Varshitha, H.No. 2509109220
581 S Deepa Hasmitha, H.No. 2509101048
581 J Lohitha Sree, H.No. 2531102796
580 A Sharma, H.No. 2516104920
580 G Navya Shivani, H.No. 2516106366
580 N Swasya, H.No. 2523158589

590 And Above 2 Students
580 And Above 22 Students
570 And Above 61 Students
550 And Above 200 Students
500 And Above 686 Students

OUR CURRICULUM INTEGRATED WITH
IIT IMPACT
CBSE CURRICULUM Nursery - V
PE - PROGRAM (Physical Education for Fitness Improvement)
CODING
LUCIDA HANDWRITING
SCIENCE & ICT LABS
IIT IGNITE PROGRAM (To prepare for all professional entrance tests)
AC CLASS ROOMS FOR PRE-PRIMARY
TRANSPORT FACILITY AVAILABLE

త్రివేణి ®
....టాలెంట్ స్కూల్స్
IIT & NEET Foundation

KOTHAGUDEM - Ph: 8367411666, 9063256044
KHAMMAM - Ph: 88855 66627 / 28
PALVANCHA - Ph: 92480 86667
SATTUPALLI: - Ph: 846501 1666
★ BHADRACHALAM - Ph: 92467 77728

Hostel facility for Boys & Girls at Khammam & Kothagudem
KOTHAGUDEM • KHAMMAM • HYDERABAD
అభినందనలతో... కృష్ణవేణి కాలేజ IIT & Medical Academy



నింగికెగసిన "బేబీమూన్" విద్యా కెరటాలు
SSC-2025 ఫలితాలలో బేబీమూన్ విజయదుందుభి

555/600 Ch.HasyaPriya
554/600 V.Shanthi Sharanya
552/600 S.Nakshtra

500 కి పైగా మార్కులు సాధించిన మా విద్యాకుసుమాలు

B.Nagajyothi 547
P.Nagasathwik 547
K.Yogeswar 543
B.Uday Tharun 542
K.Sathwika 533
Y.Hasini 530
L.Ramya 529
G.Srija 526
SK.Nazeema 518
A.Anjali 517
G.Samyuktha Amulya 513
D.Naveen 513
V.Jayanth 512
L.Keerthana 508
B.Nithin 507
B.Devasri 505
L.Sindhu 503
B.Nandu 501
B.Ganeswari 500
N.Varshith 500
480 పైగా సాధించిన మా విద్యార్థులు
T.Sahasra 499
Sk.Hasmath 499
S.Akash 499
Y.Vinay 497
P.Harshitha 494
T.Rekhasree 493
B.Jagan 488
K.Praveen 488
B.Megha Ranjith 487
M.Satyanarayana 486
B.Indu 483
K.Chandana 483
B.Swapna 483
M.Jaichand 483

అడ్మిషన్లు జరుగుచున్నవి

వినూత్న తరహాలో (6th to 10th) IIT Foundation కోర్సు నిర్వహణ
A/C Class Rooms for Primary Campus
కరస్పాండెంట్ : కేసా వీరన్న
డైరెక్టర్ : కేసా భాస్కర్

బేబీమూన్ హైస్కూల్ డే & రెసిడెన్షియల్
బోనకల్ రోడ్ & చర్చిరోడ్, ఖమ్మం.
ఖమ్మం. సెల్ : 7386432970

# పలుగు,పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన కలెక్టర్..





మొదటి పేజీ తరువాయి

తవ్వారు. కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన, అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే.. వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు, గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిదన్నారు. ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలన్నారు. ఇంకుడు గుంత కొలతలు ఒకటి మీటర్ వెడల్పు ఒక మీటర్ పొడవు, ఒక మీటర్ లోతు తో ఒక గుంటను తీసి అందులో అందుబాటులో దొరికే శిధిలాల వ్యర్థాలు, చిన్న చిన్న రాళ్ళను నింపితే సరిపోతుందన్నారు.పాఠశాల ప్రాంగణం అంత పరిశీలించి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల భవనం ఎక్కడైనా లీకేజీ ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఒక డార్మెటరీ హాలు, రెండు తరగతి గదులు నిర్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సిపిఓ సంజీవరావు ను ఆదేశించారు.ఏమైనా పాఠశాలల్లో చేయవలసిన మరమత్తులు, పరిష్కరించాల్సిన సమస్యలను నివేదిక అందించాలని పాఠశాల తరఫున ప్రారంభం నాటికి అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతి నీ కలెక్టర్ అభినందించారు. బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజరలోని పిహెచ్‌సి సెంటర్, నాగినేని ప్రోలులోని హై స్కూల్, అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు. అనంతరం కలక్టర్ నాగినేనిప్రోలు పంచాయతీలోని నర్సరీని పరిశీలించి, లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు. సారపాక లోని పాఠశాల పిల్లల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రంని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు, ప్రముఖ న్యాయవాది గురుప్రసాద్ మృతి

### సంతాపం తెలిపిన పువ్వాడ, కూనంనేని



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ యోధులు, ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావు (93) అనారోగ్యంతో శనివారం విశాఖపట్నంలో మృతి చెందారు. గురుప్రసాద రావు మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు, కొత్తగూడెం తాలూకాకు అనేక దశాబ్దాలపాటు కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించి ప్రజలకు, కార్మికవర్గానికి, రైతాంగానికి గురుప్రసాద్ సేవలందించారని, పాల్వంచ, కొత్తగూడెం, పినపాక, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతంలో పార్టీ విస్తారణకు కృషిచేశారన్నారు. న్యాయవాదిగా అన్యాయానికి గురవుతున్న పేదవర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆదివారం గురుప్రసాద్ మృతదేహాన్ని వైద్యవిద్యార్థులకు పరిశోధన నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించనున్నట్లు కూనంనేని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో గురుప్రసాద్ పార్థివదేహాన్ని ఉంచనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు.

# మానవత్వాన్ని చాటుకున్న టెన్త్ క్లాస ఫ్రెండ్స్



**కరకగూడెం, సూర్య(మేజర్న్యూస్)-** మండలంలోని కొత్తగూడెంగ్రామంలోని గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నడని తెలిసి టెన్త్ క్లాస్ ఫ్రెండ్స్ అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. తమ ఫ్రెండ్స్ లో ఎవరికి ఏమైనా కూడా మేమున్నామని ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు ఇర్ప సత్యానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఫ్రెండ్స్‌లో ఎవరికైనా కూడా ఇలా ముందుండి మేము సాయం చేస్తామని టెన్త్ క్లాస్ ఫ్రెండ్స్ అందరూ అతనికి సహాయం చేశారు. ఇంకా అతనికి సహాయం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు.ఇలాంటి ఫ్రెండ్స్ ఉండడానికి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో కూడా అలా ఫ్రెండ్స్ కు జరిగిన కూడా ఇలా సహాయం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలెబోయిన సత్యనారాయణ, వజ్జ సాంబశివరావు, రాజేష్, శ్రీను, సీతారాములు, రామారావు, రాజబాబు, సాంబశివరావు, పాల్గొన్నారు.

# జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య

### రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ స్పెషల్ ఫోకస్

### డిసిహెచ్ఎస్, సూపరిండెంట్లు , వైద్య సిబ్బంది సమన్వయంతో మంచి ఫలితాలు

### పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్ సెక్షన్లు



**కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)-** జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులైన భద్రాచలం, చర్ల, అశ్వరావుపేట, మణుగూరు, బూర్గంపాడు, పాల్వంచ, ఇల్లందులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను మారుమూల ప్రాంతాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించారు. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు, రేడియాలజీ డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు, 24 గంటలు అందుబాటులో డాక్టర్లు,వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, గర్భిణీ స్త్రీలకు చేసే ఎఎన్సి , టిఫ్ఫా స్కాన్లు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు, కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. మచ్చుకకు మణుగూరు ఆసుపత్రిలో ఫిబ్రవరి నెలలో కేవలం 8 డెలివరీలు కాగా, ఏప్రిల్ నెలలో 58 డెలివరీలు అవడం విశేషం. జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో 300 ఉన్న ప్రసవాల సంఖ్య ఏప్రిల్ నెలలో 400 కు చేరింది. భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు 30 నుండి 40 వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు మరియు సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.



# సింగరేణి కార్మిక సంక్షేమ, సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలి

### నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి ఎం లకు సన్మానించిన బీఎంస్





**కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి అభివృద్ధితో పాటు, కార్మికుల సంక్షేమ కార్యక్ర మాలు విజయవంతంగా అమలు చేసే విధంగా తోడ్పాటున అందించాలని ఏబికేఎంఎస్ (బిఎంఎస్) జాతీయ కార్యదర్శి పి మాధవ నాయక్ పేర్కొన్నారు. శనివారం సింగరేణిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇద్దరు జనరల్ మేనేజర్లకు పట్టు శాలువలతో సత్కరించారు. అనంతరం సింగరేణిలో నియమితులను జనరల్ మేనేజర్(ఐఇడి) బొజ్జ రవి, జనరల్ మేనేజర్ (వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్) జీవి కిరణ్ కుమార్ లను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి, ఏబీసీసీఐమెంబర్ సిపిఆర్ఎంఎస్ ఎన్‌బిఓటి సభ్యులు పి మాధవ నాయక్‌తో పాటు ఎస్సీ ఎంకేఎస్- బిఎంఎస్ నాయకులు కార్యకర్తలు వారి చాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో బి.రాంసింగ్, జీవి కృష్ణా రెడ్డి, బాలకృష్ణ, బి.సుందర్ రావు, రంజిత్ కుమార్, రాజేందర్, నరేష్, ఎం. మోహన్ రావు, ఐ.నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సోమేశ్వరరావు శనివారం యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వాసం శ్రీనాథ్ యూత్ కమిటీతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. సన్మానించిన వారిలో చింత బాలకృష్ణ ,చీమల్ల చంద్రశేఖర్ ,పెనక సంతోష్, పెనక లక్ష్మయ్య, కొమరం కనకయ్య, చింత విష్ణు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్..కాంగ్రెస్ దొందు దొందే..

## కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కూల్చడమే లక్ష్యం..

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య..




**దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) –** తెలంగాణలో గతంలో పనిచేసిన బీఆర్‌యస్, ప్రస్తుతం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీలు రెండు దొందు దొందేనని, కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనకు చరమగీతం పాడటమే లక్ష్యంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పోరాడుతుందని రాష్ట్ర కమిటీ సభ్యులు, అఖిల భారత ఐక్య రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు గుమ్మడి నరసయ్య విమర్శించారు. మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వాల వైఫల్యాలపై శనివారం ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఖరి సమానంగా ఉన్నాయని ఆయన పార్టీలపై ధ్వజమెత్తారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ సమయాన్ని వృధా చేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి చోద్యం చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్‌యస్ 10 సంవత్సరాల ముందు చేసిన ఎన్నికల వాగ్దానాలు 10 సంవత్సరాలలో కూడా అమలు చేయలేకపోయిందని దానివల్ల రాష్ట్ర అభివృద్ధి పది సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. నేడు కాంగ్రెస్‌ను విమర్శిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా పరిపాలన చేసి ఉంటే కాంగ్రెసును ప్రజలు ఎందుకు ఓట్లేసి గెలిపిస్తారని ఈ సందర్భంగా కెసిఆర్‌ను ప్రశ్నించారు. కెసిఆర్ పరిపాలనలో పది సంవత్సరాలు నిరుద్యోగాన్ని పెంచి యువత జీవితాలతో చెలగాటమాడారన్నారు. యువకులకు సరైన ఉద్యోగ భద్రత లేకపోవడంతో నిరుద్యోగులు పురుగుమందులను సేవించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఇప్పుడు పరిపాలిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాట పట్టిందని ఎన్నికలలో అమలు చేస్తానన్న 6గ్యారంటీలు అటకెక్కాయని అరకొర అమలు చేస్తూ ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏజెన్సీ గ్రామాలకు వచ్చే నీటి కాలంవలన కొంతమంది స్వార్థం కోసం ఏజెన్సీ గ్రామాల నుండి ఇతర ప్రాంతాలకు తరలించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎట్టకేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి సీతారామ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని ఏజెన్సీ ప్రాంతాల నుండి ఆయకట్టను ఏర్పాటు చేసి మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న రైతులకు సాగు భూములకు నీరు అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ దిశలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీని ఇవ్వలేకపోయారని ఈ సమస్యపై పదేపదే ఆయన వద్దకు వెళ్లడానికి ఆర్థిక సమస్యలు అడ్డుపడ్డాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలకు నీరు అందితేనే సీతారామ ప్రాజెక్టు ఏర్పాటుకు ఫలితం ఉంటుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన కుల మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నంలో ఎన్నో అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని రూపుమాపితేనే కానీ దేశంలో రక్షణ ఉండదని ఆయన అన్నారు. జరుగుతున్న కాగర్ యుద్ధాన్ని వెంటనే ఆపేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం, ఆల్ ఇండియా కమిటీ కన్వీనర్, కెచ్చల రంగారెడ్డి, పౌర హక్కుల సంఘం సి ఎల్ సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రవి, జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి కిషోర్, మాస్ లైన్ నాయకులు అమరపుడి రాము, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, మండల నాయకులు పండూరి వీరబాబు, నియోజకవర్గ నాయకురాలు తోడెం దుర్గమ్మ, మండల నాయకురాలు గంగాధర నాగమణి, ముక్తేశ్వరి, పాల్గొన్నారు.

# గిరిజన యువతకు వెల్డింగ్ పర్నిచర్ తయారీపై ప్రత్యేక శిక్షణ





ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** ఐటిఐ వెల్డింగ్ ట్రేడ్‌లో గతంలో శిక్షణ పొంది, ప్రస్తుతం వెల్డింగ్‌ను జీవనోపాధిగా ఎంచుకున్న జిల్లాలోని వివిధ మండలాల 20మంది గిరిజన యువతకు, రుద్రంపూర్‌లోని ఐటిఐ కాలేజీలో ఒక నెలపాటు బెడ్స్, టేబుల్స్, ఆఫీస్ చైర్స్ తయారీపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ స్కీం ద్వారా అమలు చేయబడుతోంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లకు అవసరమైన పర్నిచర్‌ను ఇప్పటి వరకు ఇతర జిల్లాల నుంచి తెప్పించేవారన్నారు. ఇకపై ఈ అవసరాలను స్థానికంగా శిక్షణ పొందిన యువత ద్వారానే తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, ఇతర మండలాల్లో వెల్డింగ్ శిక్షణ పొందిన గిరిజన యువకులకు అవకాశాలు కల్పిస్తామని, శిక్షణ అనంతరం వారికి టూల్‌కిట్లు, అవసరమైన యంత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) విద్యా చందన, ఐటిఐ. కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్, స్టాఫ్ సభ్యులు, ఎపియం (ఫాం) ఎల్. వెంకయ్య పాల్గొన్నారు.

## కణితి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు...



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల పరిధిలోని చెన్నవారిగూడెం గ్రామంలో కణితి వారి ఇంట శనివారం జరిగిన వివాహ వేడుకలు జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వివాహ జంటకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేడుకలో పాల్గొన్న వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వివాహ వేడుకలు మాజీ జడ్పిటిసి పైడితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుత రావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, జగ్గారం మాజీ సర్పంచ్ ఊకె వెంకటేశ్వరరావు, అంకంపాలెం మాజీ సర్పంచ్ గురుమూర్తి, యువ నాయకుడు బొల్లికొండ ప్రభాకర్, వంకా బాబురావు, పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జ్యుడిషల్ ఆఫీసర్స్ ను కలసిన జైలరు ఉపేందర్



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్‌లను భద్రాచలం స్పెషల్ సబ్ జైల్ జైలర్ ఉపేందర్ శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. స్పెషల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, రెండవ అదనపు కోర్టు సూపరింటెండెంట్ దీకొండ రవి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వనమా ఇంటికి మాజీ ఎంపీ నామ

## పార్టీ విషయమై సుదీర్ఘ చర్చ



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు స్వగృహానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వనమా నామాను శాలువ తో సత్కరించి బొకేతోను అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న కార్యకలాపాలపై ఇరువురి చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, చందు నాయక్, నవభారత్ వీరన్న, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, ముత్యాల ప్రవీణ్, ఏనుగుల శ్రీను, తెలంగాణ సురేష్, నారకట్ల రాజశేఖర్, రమణ, అఖిల్, బిఆర్ఎస్‌వి దుర్గాప్రసాద్, మహిళా అధ్యక్షురాలు మంజుల, సింధు తపస్వి, నవభారత్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# జేకెఓసి ఫిట్ కార్యదర్శిగా నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా జేకెఓసి ఫిట్ కార్యదర్శిగా నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహమ్మద్ తెలిపారు. గతంలో పనిచేసిన సంజీవ చారి మెడికల్ బోర్డు కావడం మూలానా నూతన ఫిట్ కార్యదర్శి ఎన్నిక నిర్వహించాల్సివచ్చిందని, అత్యవసరంగా ఏర్పాటు చేసిన జనరల్ బాడి సమావేశంలో జేకెఓసి నూతన ఫిట్ కార్యదర్శిగా నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా నజీర్ తెలిపారు. పిట్ కార్యదర్శితో పాటు పిట్ సహాయ కార్యదర్శులుగా బొల్లేద్దుల శ్రీనివాస్, చిక్కా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆర్. పైడిరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా షిఫ్ట్ ఇంచార్జిలుగా జనరల్ షిఫ్ట్ ఇంచార్జి వెంగళ రవి, "ఎ"రిలే ఇంచార్జి ఎన్.ప్రతాప్ కుమార్,"బి"రిలే ఇంచార్జి జక్కుల శ్రీనివాస్,"సి"రిలె ఇంచార్జి రమేష్ సింగ్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ జేకెఓసి మేనేజర్ పులి పూర్ణచంద్రరావు ను మర్యాద పూర్వకంగా కలిసి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. భాద్యాతాయుతంగా పనిచేయాలని కార్మికుల సమస్యలపై నిత్యం స్పందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, పైడిరాజు, జక్కుల శ్రీనివాస్, రమేష్ సింగ్, నాగరాజు, చిక్కా శ్రీనివాస్, ఐలయ్య, వెంగళ రవి, వంగ శ్రీనివాస్, తిరుమల రావు, మంగపతి రావు, టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నీలం రాజశేఖర్‌ను సత్కరించిన తల సేమియా ఖమ్మం సెల్ సొసైటీ




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్ ) –** ఇల్లందులో గతంలో తల సేమియా బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఇల్లందుకు చెందిన సోషల్ మీడియా వారియర్ నీలం రాజశేఖర్ నిర్వహించారు. ఈ క్రమంలో శనివారం ఖమ్మంలోని పేవిలియన్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న ఐఎంఎ ఫంక్షన్ హాల్ లో జరిగిన వరల్డ్ తల సేమియా డే సెలబ్రేషన్స్‌లో భాగంగా వరల్డ్ తలసేమియా డే అవేర్నెస్ ప్రోగ్రాంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నీలం రాజశేఖర్ కు అవార్డు ను ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## మండవల్లి వారి పంచ కట్టు వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని కోపరేటివ్ సొసైటీ ఉద్యోగి మండవల్లి నాగరాజు పద్మావతి దంపతుల కుమారులు మోరేశ్వర్, జ్ఞానేశ్వర్, పంచ కట్టు వేడుకలు అసరా పేట మాజీ శాసనసభ్యులు, మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పాల్గొని పంచ కట్టు వేడుక జరుపుకుంటున్న చిరంజీవిలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటితోపాటు మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, పానుగంటి రాంబాబు, మండవల్లి అంజిబాబు, దారా నరసింహారావు, దారా కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చిరకాల స్వప్నం కల నెరవేరింది

## ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఎస్సీ వర్గీకరణ చిరకాల స్వప్నం కల నెరవేరిందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి అన్నారు. శనివారం పాల్వంచ లోని అంబేద్కర్ సెంటర్‌లో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ ఆధ్వర్యంలో యస్.సి. వర్గీకరణ చేసి, 30 సంత్సరాల మాదిగల స్వప్నాన్ని నిజం చేసి, మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, ఘమైన నివాళ్లు అర్పించి, డా. పిడమర్తి రవి చేతులు మీదుగా మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు, మాదిగ జేఏసి జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్, మాదిగ జేఏసి. విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెపి మండలాధ్యక్షుడు తాడికొండ శ్రీనివాసచారి



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి సొంతింటి కల నెరవేరుస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అర్హులైన నిరుపేదలను వదిలేసి తమకు అనుకూలమైన వారిని అర్హుల జాబితాలో చేర్చారంటూ ఆలపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసాచారి ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు నిరుపేదలైన పూరి గుడిష ఉన్నటువంటి వారిని ఎంపిక చేసుకొని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారని, తీరా అర్హుల జాబితా పేర్ల లిస్టు చూస్తే మాత్రం కేవలం అరకొరా నిరుపేదలను గుర్తించి ,పూర్తిగా తమకు అనుకూలమైన భవనాలు ఉన్న వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ కమిటీ కుటుంబ సభ్యుల పేర్లు రావడం ఏంటి అని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికారులు మర్కోడు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి జాబితా లిస్టు ఏ గ్రామ సభ ఏర్పాటు చేయకుండానే ఫైనల్ గా తయారు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైన ఇందిరమ్మ ఇంటి జాబితా లిస్టును రద్దుచేసి, అధికారులు గ్రామసభ ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి ఇల్లు లేని, పేదలను గుర్తించి, నూతన ఇందిరమ్మ ఇంటి జాబితా తయారు చేయాలని డిమాండ్ చేశారు.

# ఈనెల 20 దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి- సిఐటీయు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 20 అఖిల భారత సమ్మెలో సింగరేణి కార్మికులు కూడా ఉంటారని జీ.ఎం. వెల్ఫేర్ కిరణ్ కుమార్, ఐ.ఆర్. జీ.ఎం. వరప్రసాద్, సత్యనారాయణ లకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ – సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు, విజయగిరి శ్రీనివాస్ కార్మికుల డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక తీసుకొస్తున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా కుదించడానికి వ్యతిరేకంగా జరుగబోయే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొన్నాలని పిలుపు నిచ్చారు. కార్మిక వర్గం మళ్ళీ బానిసత్వం లోకి పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కార్మికుల హక్కులు హరించే చట్టాల మార్పును ప్రతిఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షులు గాజుల రాజారావు, వై.వి.రావు, సూరం అయిలయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## వడగాలులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని,ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు వంట నివారించాలని,ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని, చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహానాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చున్నారు.చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** బూర్గంపాడు మండలాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేయటమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పినపాక ఎ మ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సాయంత్రం బూర్గంపాడులోని తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో షాదీ ముబారక్, కళ్యా ణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా 105 మంది లబ్ధి దారులకు రూ 1కోటి 5 లక్షల12వేల 180 ల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అటజేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ అన్ని వర్గాలను అభివృద్ధి చేయటమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు.బూర్గంపాడు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ప్రణాళిక బద్ధంగా మరింత అభి వృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి నేతృ త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేసేందుకు రూ 2 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత ఒకటి నెరవేరుస్తూ ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు, బూర్గంపాడు మండలానికి కోట్ల నిధులు సమకూర్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, పేద ప్రజల శ్రేయస్సు కొరకే ఇంది రమ్మ ఇల్లు నిర్మా ణం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయా ణం,గ్యాస్ సబ్సిడీ, రైతు రుణ మాఫీ, సన్న బియ్యం, సన్న ధాన్యం పంటకు రూ 500 బోనస్, ఇలా అనేక పథకాలను అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆయన అన్నారు.అదేవిధంగా వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని తీవ్ర ఎండలకు బయట తిరగొద్దని ఆయన సూచించారు.ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, బూర్గంపాడు తహశీల్దార్ ముజాహిద్ ,ఎంపీడీఓ జమలరెడ్డి ,తదితరులు, పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్) –** సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా శనివారం కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ ఓటు జిఎం మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగస్తుల, కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 3వ తారీఖు నుండి 28 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ద్వారా చిన్నారులకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి,ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ శిక్షణ శిబిరానికి క్రమశిక్షణతో, నిబద్ధతతో శిక్షణ సమయాలలో హాజరై పిల్లలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం క్రీడలకు శిక్షణ ఇచ్చే కోచ్ లతో పరిచయ కార్యక్రమం నిర్వహించి అనంతరం వాలీబాల్ క్రీడను పిల్లలతో ఆడడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ వి.మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, హానర్బుల్ సెక్రెటరీ ఎండి. ఖలీల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జె.రాంబాబు స్పోర్ట్స్ నెంబర్ సిహెచ్.సాగర్, కే.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రంపూర్ ప్రిన్సిపాల్ బాలాజీ, స్కూల్ ఆటల అధ్యాపకులు కవిత అలాగే క్రీడలకు శిక్షణ ఇచ్చు శిక్షకులు, క్రీడలను నేర్చుకొనుటకు వచ్చిన పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి......

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

-రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి

-రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు

-పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలి,-ఖమ్మం ఖిల్లా రోప్ వే రోడ్డు సాధ్యమైనంత విస్తరించాలి

-జూన్ 2026 వరకు ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు పూర్తి,-ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల

















**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. 3 లక్షల 50 వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండు వైపులా పూర్తి చేయాలని, ఇప్పటి నుండి సంవత్సర కాలంలోగా పనులు పూర్తి కావాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజేన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు



చేయాలని అన్నారు.నాగార్జున సాగర్ లో తెగిపోయిన యూ.టి వెంటనే పునః నిర్మించాలని అన్నారు. మే నెలలో ఆ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. షటర్స్ దగ్గర ఏవైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని అన్నారు. మంచుకొండ లిఫ్ట్ దగ్గర హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు ప్రతిపాదిం చాలని అన్నారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద 8.5 కిలో మీటర్ల మురుగు నీటి కాల్వ పూర్తి స్థాయిలో నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాశ్వత ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. ఎస్టిపి ద్వారా శుద్ధి చేసిన మురుగు నీటినీ మనం ఖమ్మం నగరంలో గార్డెనింగ్, మొక్కల పెంపకం, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్లపై మనకు కమాండ్ ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాక ధాన్యం కొనుగోలు సమస్యలు అధికంగా ఉన్నాయని, అకాల వర్షాలకారణంగా రైతులు నష్టపోతున్నారని, రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి, రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.వెలుగు మట్ల అర్బన్ పార్క్ లోజరుగుతున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రెగ్యులర్ గా పత్రికల్లో వార్తలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఆర్ %డ% బీ, పంచాయతీ రోడ్లకు ఇరు వైపులా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోడ్డు సాధ్యమైనంత వరకు విస్తరించాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. రోప్ వే స్టేషన్ దగ్గర వరకు ప్రయాణికులు వచ్చేలా చూడాలని మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వరకు జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రోడ్లు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ దగ్గర రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ శంకుస్థాపన త్వరలో జరుగుతుందని, ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని, పాత సామాను పూర్తిగా తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లిఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు జరగాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. నగరంలో జరిగే పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన పట్టా భూముల సేకరణ కోసం రైతులతో చర్చలు జరుపుతున్నామని, నాగార్జున సాగర్ భూములను అభివృద్ధి చేసి పరిహారంగా అందిస్తామని చెప్పి రైతులను ఒప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 112 కోట్లు, సన్న రకం వడ్ల బోనస్ క్రింద 12 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ 29 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు రూపకల్పన చేశామని, నగర కార్పొరేషన్ నుంచి కూడా 3 కోట్ల నిధులు వచ్చాయని, సాయిల్ టెస్టింగ్ పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. జూన్ 2026 వరకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి 3 కోట్ల నిధులతో బటర్ ఫ్లై పార్క్, చిల్డ్రన్ పార్క్, వాటర్ ఫౌంటెన్, బోటింగ్ పనులు మే నెలాఖరు వరకు పూర్తవుతాయని అన్నారు. హరిత నిధి ద్వారా వచ్చిన 1.28 కోట్ల నిధులతో పార్క్ 110 హెక్టార్ల భూమి ఫెన్సింగ్, ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించామని అన్నారు. 4.5 కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్ పూర్తి చేశామని అన్నారు. నర్సరీ లో కమ్యూనిటీ కిచెన్ నిర్మించామని అన్నారు. పులిగొండ్ల ఎకో టూరిజం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 8 వేలకు పైగా విద్యార్థులు పర్యటించారని తెలిపారు.ఈ సమావేశంలో ఇరిగేషన్, మునిసిపల్, టూరిజం, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సివిల్ సప్లై, డి.ఆర్.డి. ఓ., ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# అంతర్రాష్ట్ర దొంగలు పట్టివేత ..

## - అరెస్టు చేసి రిమాండ్ పంపిన సత్తుపల్లి పోలీసు వారు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**
ఈనాటి రోజుల్లో ఏ వార్త విన్నా ఏ చోట చూసిన దొంగల బెడద తాడలేక జనాలు ఇంటి నుంచి బయటికి అడుగు పెట్టాలన్న భయంగా మారిపోయిన రోజులు గా మారాయి . ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల భద్రత కోసం వారి క్షేమం కోసం సత్తుపల్లి సీఐ కిరణ్ కుమార్ ఆదేశాల అనుసారం ప్రతిరోజు నైట్ బీట్ చేస్తూ పగల పూట కూడా కంటికి రెప్పలా ప్రజలను కాపాడటమే ధ్యేయంగా విధి నిర్వహణ చేస్తున్న సమయంలో ఎస్సై ఎన్ రవీందర్ వారి సిబ్బందితో శనివారం నాడు స్థానిక మెట్ట ఆంజనేయస్వామి ఆలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగింది. పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం విజయవాడ సమీపంలోని పాయకాపురం కి చెందిన దేవరకొండ రాంబాబు అను అతను విజయవాడలో పూలు అమ్ముకుంటూ కొన్ని రోజులు లారీ క్లీనర్ గా పని చేసి చెడు వ్యసనాలకి తాగుడు, పేకాట, వ్యభిచారం కు అలవాటు ఐడి వచ్చే డబ్బులు సరిపోక దొంగతనాలు చేయాలని, 1989 నుంచి ఇట్టి వ్యక్తి దొంగతనాలు చేయుదు ఇప్పటివరకు సుమారు 50 దొంగతనాలు చేసి సుమారు ఆరు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినాడు. ఇట్టి వ్యక్తి గుంటూరు జైల్లో ఉండగా, 2023 లో పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం కావూరు గ్రామమునకు చెందిన బొమ్మల విజయ్ అను అతను పరిచయమై, ఇరువురు కలిసి దొంగతనాలు చేయుచు చిలకలూరిపేట కి చెందిన కొలిశెట్టి నాగరాజు అను అతనికి



దొంగ సొత్తును అమ్ముచు తిరుగుతున్నారు.
దేవరకొండ నాగరాజు ఫిబ్రవరిలో జైలు నుండి రిలీజ్ అయ్యి ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో ఒక దొంగతనం కేసు మదిర టౌన్ పోలీస్ స్టేషన్ లో మూడు దొంగతనాలు, వైరాలో ఒక దొంగతనం, కల్లూరులో ఒక దొంగతనం, కామేపల్లిలో ఒక దొంగతనం, సత్తుపల్లిలో రెండు దొంగతనాలు మొత్తం 9 దొంగతనాలు చేసినారు. శనివారం అనగా తేదీ 35.20 25న ఉదయం 11 గంటల సమయంలో మెట్ట అంజనేయస్వామి గుడి వద్ద ఎస్సై ఎన్ .వీరేందర్ మరియు సిబ్బంది వాహనములు తనిఖీ చేయుచుండగా దేవరకొండ రాంబాబు బొమ్మల విజయ్ అను వారు పోలీసు వారిని చూసి ఆటో దిగి పారిపోవుచుండగా పట్టుకొని విదారించగా వారు చేసిన దొంగతనాలు ఒప్పుకున్నారు. ఇట్టి ఇద్దరు వ్యక్తులు దేవరకొండ రాంబాబు బొమ్మల విజయ్, చెడు వ్యసనాలకు అలవాటు పడి దేవరకొండ రాంబాబు ఇప్పటివరకు 50 కేసులలో బొమ్మల విజయ్ ఇప్పటివరకు 15 కేసులలో జైలుకు వెళ్లి వచ్చిన పాత నేరస్తులు. ఇట్టి ఇద్దరి దొంగలను అరెస్టు చేసి రిమాండుకు తరలించటం జరుగుతుంది.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

## -అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు
## -105 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణానికి 21 వేల కోట్ల రూపాయలు
## -యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు మెరుగైన విద్యా, వైద్యం అందించడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం బ్రాండ్ గా ఉన్నటువంటి యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేసుకుని, వీటి ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే%శీ%దుకు ఈ పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సంకల్ప బలంతో ముందుకు తీసుకుని వెళ్లాలనే ఆలోచనతో ప్రభుత్వం మొదట 58 సమీకృత గురుకులాలను మంజూరు చేసిందన్నారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలను దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేశామని, కనీసం 25



ఎకరాలలో విస్తారంగా ఈ గురుకులాలు నిర్మిస్తున్నామని, వీటిలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్, అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, మంచి నైపుణ్యం, ప్రావీణ్యాలు గల ఉపాధ్యాయులను ఇక్కడ నియమిస్తామని, నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా శిక్షణ అందిస్తామని అన్నారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా 105 స్కూల్ ల కొరకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఈ పాఠశాలలను నిర్మించనున్నామని అన్నారు. భవిష్యత్తులో దేశంలోని ప్రతి రాష్ట్రం మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడి విద్యను మోడల్ స్టడీ చేసే విధంగా ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రతి రూపాయి పోగు చేసి ప్రజల భవిష్యత్తు మెరుగు పరచడం కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ విన్సెంట్ రావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, బోనకల్ తహసీల్దార్ పున్న%శీ%చందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా ద్వార విద్యార్ధుల ఎంపిక



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి గురుకుల మైనారిటీ పాఠశాలలో 5వ తరగతి 2025-26 విద్యాసంవత్సరం ప్రవేశాలకు దరకాస్తు చేసుకున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య అధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో రిజర్వేషన్ నియమకలా ప్రకారం నాన్ మైనారిటీలో మొత్తం 20 సీట్లకు గాను బిసి-10, ఎస్సీ-05, ఎస్టీ-03, ఓసి- 02 సీట్లకు లక్కీ డ్రా ద్వార విద్యార్ధులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలుగొన్నారు.

# శివాలయం పునర్నిర్మాణానికి దాతలు సహకరించండి

## -ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన కామేపల్లి లో శివాలయ పునర్ నిర్మాణానికి దాతలు సహకరిం చవలసిందిగా ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది శనివారం కామేపల్లి లో ఆలయ కమిటీ గ్రామస్తులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన నీకన్నా సమావేశంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ మాట్లాడుతూ 160 సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలావస్థకు చేరిందని దాని స్థానంలో నూతనంగా భావితరాలకు ఆధ్యాత్మిక కేంద్రంగా అందించేందుకుశ్రీ గురు హరి హర మహా క్షేత్రం పేరుతో పునర్నిర్మాణానికి గ్రామస్తులు భక్తుల సంకల్పించామని తెలిపారు దీనికి సుమారునాలుగు కోట్ల రూపాయలు ఖర్చవుతున్నట్లు అంచనాగా ఏయటం జరిగిందని అన్నారు గ్రామస్తులు కమిటీ సభ్యులు అనేకమార్లుసమావేశమై భారీ నిర్మాణానికి సమాలోచనచేసి నిర్మించ తలపెట్టామని దీనికి దాతలు భక్తులు పరిసర ప్రాంత ప్రజలు ఆర్థికంగా చేయూతనివ్వాలని సహకరించాల్సిందిగా కోరారు దీనిలో భాగంగా ఈనెల 8వ తేదీన గురువారం ఉదయం ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామస్తులు రాజకీయ ప్రముఖులు భక్తులు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహంకాళి రాంనర్సయ్య దమ్మలపాటి శివాజీ కేశగానీనాగయ్య మాజీ సర్పంచులు అజ్మీర హరి రామ్ దాస్ నాయక్ జరుపల రామారావు హరిజన నాయక్ఆన్ తోటి అచ్చయ్య కుర్ర రాములుభూక్య శ్రీనివాస్ సీతారాములు శేషారావు కృష్ణమూర్తి దీవల రావ నరసయ్య తిరుపతయ్య మనోజ్ కుమార్ శ్రవణ్ కుమార్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కాకర్లపల్లి వాసి హేమంత్ కర్ణాటకలో మృతి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరిమి శ్రీనివాసరావు శ్రీలతల కుమారుడు పరిమి హేమంత్ (24) కర్ణాటకలో గల చిందాసి మండలంలో ఓ ప్రైవేట్ కంపెనీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్క గాని ఒక్క కుమారుడు, చేతికి అంది వచ్చిన కుమారుడు ఒక్కసారిగా మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు ఉప్పకూలిపోయారు. కాకర్లపల్లి గ్రామం అంతా విషాదఛాయలు కమ్ముకున్నాయి. అందరికీ సుపరిచితుడైన శ్రీనివాస్ రావు ఇంట్లో మరణ వార్త తెలియగానే గ్రామంలో ఉన్న అందరూ ఆయన ఇంటి వద్దనే గుమి కూడు కన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు కర్ణాటక చేరుకొని మృతదేహాన్ని కాకర్లపల్లికి తీసుకువచ్చి ఉన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు పాటు పడుతూ భవిష్యత్‌లో సొసైటీకి సేవలందించండి

-:ఆర్.పి.వి. సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి పిలుపు....,-పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశయాల కనుగుణంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ర్యాంకుల బాలికల చేత మొక్కలను నాటించిన సాదిక్ అలి..

-ఆర్ పి వి సంస్థ ఆధ్వర్యంలో కోటి మంది స్టూడెంట్స్ సభ్యత్వంతో మరో కోటి మొక్కలు నాటించనున్నట్లు సాదిక్ అలి వెల్లడి..,-గ్లోబల్ రెయిన్ బో పాఠశాలకు గుర్తింపు తెచ్చిన విద్యా కెరటాలు..

-చదువుల తల్లులకు ఆర్ పి వి సంస్థ కేక్ కటింగ్ ల నడుమ...సత్కారాలతో శుభాకాంక్షలు..

-పాలేరు నియోజకవర్గంలో వెలసిన విద్యా కుసుమాలు...

-భవిష్యత్తులో పాఠశాల, కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిగా అధికారికంగా ప్రతిజ్ఞ చేయించనున్న ఆర్ పి వి సంస్థ..,-భువనశ్రీ -ఐఏఎస్, శిరీష -ఐపీఎస్, శ్రీజా ఐఎఫ్ఎస్ ల మవుతామంటున్న ముగ్గురు టాపర్లు..,-ఉత్తమ ర్యాంకుల పంటతో మురిసిన పాలేరు నియోజకవర్గం..













**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ... అదేవిధంగా దివంగత పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశయ సాధనకు అనుగుణంగా పర్యావరణాన్ని కావాడే బాధ్యతను నిర్వర్తిస్తూ...తాము ముందుకు సాగుతున్నామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. శనివారం ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో గల గట్టుసింగారం, జిల్లా చెరువు గ్రామాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయి, డివిజన్ స్థాయిలలో ర్యాంకులు సాధించిన బాలికలను అభినందించారు. సయ్యద్ సాదిక్ అలీ వారిని శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి వారి చేత వారి నివాస ఆవరణలో మొక్కలను నాటింపజేసి శుభాకాంక్షలు తెలిపారు.. తమ సంస్థ దేశవ్యాప్తంగా బహుజన వాదాన్ని మైనార్టీల అభ్యున్నతి కోసం ముందుకు వెళుతూ విద్యార్థుల ను జాగ్రత్త పరుస్తూ జాగ్రత్త పరుస్తూ దివంగత పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశా సాధన కోసం తమ సంస్థ కృషి చేస్తుందని అందులో భాగంగానే పాఠశాల కళాశాల విద్యార్థుల చేత మరో కోటి మొక్కలను నాటింపచేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టుబోతున్నామని పాలేరు నియోజకవర్గంలో గట్టుసింగారంలోని భువన శ్రీ నివాస ఆవరణలో తొలి సభ్యత్వంతో పాటు తొలి మొక్కను నాటడం జరిగిందని బాలికచేత భువన శ్రీ చేత తొలి మొక్కను నాటించడం జరిగిందని పేర్కొన్నారు.. విద్యాసా విద్యాసారథులు భవితకు వారదులని నేటి బాలలే రేపటి పౌరులు అనే సూక్తులకు నేటి విద్యా కుసుమాలే రేపటి అత్యుత్తమ అధికారులై రాష్ట్రాన్ని దేశాన్ని పాలిస్తూ దశ దిశలను చూపాలని ఆయన ఆకాంక్షించారు.. తల్లిదండ్రుల శ్రమతో విద్యార్థుల కృషితో ఉపాధ్యాయుల కృషితో సూచనలతో విద్యార్థులు కటోర శ్రమతో ఉత్తమ ర్యాంకులు సాధించడం సాధారణ విషయం కాదని పాలేరు నియోజకవర్గం ఆయన అభివర్ణించారు ఈ విద్య కుసుమాలు ఇంతటితోనే ఆగకుండా ఒకవైపు చదువుతోపాటు మరోవైపు సమ సమాజ స్థాపనకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు అదే విధంగా ఇంతటి ర్యాంకుల పంట పండించిన కూసుమంచి ప్రాంత రెయిన్ గ్లోబల్ పాఠశాల బోధనలో నూతన అడుగు వేసిందని సాధనలో చరిత్రను సృష్టించిందని ఈ సందర్భంగా సాధికలి సాదిక్ అలీ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇర్ఫాన్ ను ప్రత్యేకంగా అభినందించారు..10వ తరగతిలో రాష్ట్ర, డివిజన్ స్థాయిలో ర్యాంకులు సాధించిన బాలికలు భవిష్యత్ లో రాజ్యాంగ పరిరక్షణ కోసం, పర్యావరణాన్ని కాపాడేందుకు విద్యా స్ఫూర్తి సారథులు. మేము సైతం మీ వెంటే అంటూ తమ సంస్థలో సభ్యత్వం పొందడం హర్షనీయమని ఆయన అన్నారు.. గట్టు సింగారం గ్రామంలో భువన శ్రీ 584 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకుల ఖ్యాతిని సాధించడం నవ్వుతూ ఉన్న భవిష్యతని ఆయన అన్నారు మరో విద్యార్థిని శిరీష 540 మార్కులు సాధించి డివిజన్ స్థాయి ర్యాంకు సాధించడం గట్టుసింగారానికి సింగారాన్ని తెచ్చి పెట్టారని భువన శ్రీ శిరీషలు విద్య అంశంలో పసిడి గంధసిరి చందనాలని ఆయన అభివర్ణించారు.. అదే అదే నియోజకవర్గంలో జిల్లా చెరువు ప్రాంతంలో శ్రీజ 540 మార్కులు సాధించి డివిజన్ సాయి ర్యాంకును సాధించడం గ్రామానికి గర్వకారణమని ఆయన అన్నారు విద్యార్థులు గిద్దలూరు విద్యలో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఉన్నత ఉత్తమ అధికారులుగా తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వహించి సమసమాజ స్థాపనకు పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు.. అనంతరం యాంకర్ల తల్లిదండ్రులు విద్యార్థులు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సాధికలకు సాదిక్ అలికు కృతజ్ఞతలు తెలిపారు..

**ఐఏఎస్ నవుతా...(భువన శ్రీ..584/600 స్టేట్ ర్యాంకర్..)**

భవిష్యత్ లో ప్రజలకు సేవలందించేందుకు తాను ఐఏఎస్ ను అభిమవుతానని ఆ దిశగా తాను తన విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగుతానని అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థలో తాను తొలి సభ్యత్వం తీసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.. జాతీయ నేతల ఆశయ సాధనకోసం తాను కూడా శ్రమిస్తూ..కోటి మొక్కల నాటే కార్యక్రమంలో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు..

**ఐపీఎస్ అవుతా..(వాచెపల్లి శిరీషా 540/600 .డివిజన్ ర్యాంకర్.)**

భవిష్యత్ లో తాను శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఐపీఎస్ ను అవుతానని డివిజన్ ర్యా%శీ%కర్ శిరీష అన్నారు.. తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకాలతో తన శ్రమతో ఈ ర్యాంకును సాధించారని భవిష్యత్ లో ఇంటర్, ఆపై చదువులలో అధిక ర్యా%శీ%కులను సాధించి తాను ఎంచుకున్న లక్ష్యానికి చేరువయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు.%ూ౦% సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను తాను పత్రికలలో చదివి వారి కార్యక్రమాలకు తాను ముగ్ధురాలినై, తాను రెండవ సభ్యత్వాన్ని తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు..దివంగత పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశయ సాధన కోసం విద్యార్థుల చేత మరో కోటి మొక్కల నాటే కార్యక్రమాన్ని ఆర్ పి వి సంస్థ తీసుకోవడం, అందులో నేను భాగస్వామ్యం కావడం మాటల్లో చెప్పలేనిదన్నారు.. తనను సత్కరించిన సాదిక్ అలికు విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులు తెలిపారు..

**ఐఎఫ్ఎస్ అవుతా..(శ్రీజా 540/600 డివిజన్ ర్యాంకర్)**

పాఠశాల ఉపాధ్యాయులు కరస్పాండెంట్ సూచనలతో తాను డివిజన్ సాయి బ్యాంకుని సాధించాలని భవిష్యత్తులో పర్యావరణాన్ని కాపాడేంద ుకు ఐఎఫ్ఎస్సి అధికారిని గా బాధ్యతలు స్వీకరించే విధంగా తన విద్యబ్యాసాన్ని ఆ దిశగా ఇద్దరు అభ్యసిస్తానని ఆమె అన్నారు.. ప్రస్తుతం సమాజం వాయు కాలుష్యం ఇతర కాలుష్యాలతో ప్రమాదకరంగా మారిందని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఐఎఫ్ఎస్సి అధికారిని కావడమే తన లక్ష్యమని ఆమె అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు సయ్యద్ సాదిక్ అలీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పగా ఉన్నాయని విద్యార్థుల చేత మరో కోటి మొక్కలు నాటిన కార్యక్రమంలో తాను భాగస్వామ్ అవడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు అన్నారు ఈ సందర్భంగా ఆమె వారి తల్లిదండ్రులతో పాటు ఆర్ పి వి సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పిఎం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగారపు కిషన్ రెడ్డి ఆదేశానుసారం జనగణనలో భాగంగా కులగణన నిర్వహించాలని కేంద్ర క్యాబినేట్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మోడీ క్యాబినెట్ కు ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు మేరకు పెనుబల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహరావు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి వి.యం. బంజర రింగ్ సెంటర్ నందు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు సుదన్,జిల్లా కౌన్సిలర్ ఓరుగంటి రాము, నాయుడు గోవర్దన్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, గాయం నాగరాజు, సత్యనారాయణ రెడ్డి, కోటా సుధాకర్,రామారావు, కిరణ్, కె. మధన్ మోహన్,. ఎ. వినయ్ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ డిస్ట్రిబ్యూషన్ కాలువ కొరకు భూ సేకరణ

## -పిసా గ్రామసభలు నిర్వహించిన అధికారులు
## -రైతుల అభిప్రాయం సేకరించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి డిస్ట్రిబ్యూషన్ కాలువలు నిర్మించేందుకు మండలంలోని జూలూరుపాడు, గుండెపుడి, కాకర్ల, పాపకొల్లు గ్రామాల్లో రైతుల నుంచి భూమిని సేకరించేందుకు అధికారులు పంచాయతీ కార్యాలయాల వద్ద పిసా గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జె కాశయ్య పాల్గొని మాట్లాడుతూ



సీతారామ ప్రధాన కాలువనుంచి జూలూరుపాడు కప్పల కుంట చెరువుకు డిస్ట్రిబ్యూషన్ కాలువ నిర్మించేందుకు 17 ఎకరాల 12 కుంటల భూమి సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. గుండెపుడి గ్రామ రైతుల నుంచి 31 ఎకరాల 29 కుంటలు, కాకర్ల గ్రామ రైతులనుంచి 175 ఎకరాల భూమిని, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రధాన కాలువ నిర్మాణం కొరకు పాపకొల్లు గ్రామం నుంచి 152 ఎకరాల 23 కుంటల భూమిని సేకరించడం జరుగుతుందని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కాలువ భూ సేకరణ కొరకు మండల రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్ శాఖల అధికారులు రూట్ మ్యాప్ ను ప్రకటిస్తారని తెలిపారు. గ్రామాల రైతుల నుండి అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ వంశీ, మండల తహాశిల్దార్ స్వాతి బిందు, డిటి భరణి బాబు, ఆర్ఐ సిహెచ్ ఆదినారాయణ, పంచాయితీ కార్యదర్శులు ఖాదర్ మియా, రవి, నాని బాబు, అశోక్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా

## -సద్వినియోగపరచుకోండి,- జిల్లా ఉపాధికల్పన శాఖాదికారి కొండపల్లి శ్రీరామ్

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని మండలాల బ్రాంచ్ ల పనిచేయుటకు మొత్తం 30 ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు, ఉపాధి కల్పనా శాఖా ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనశాఖాదికారి కొండపల్లి శ్రీరామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాబు క్యాంపు లోని రామాలయం ఎదురుగా ఉన్న మండల పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయంలో నిర్వహించబ



డుతుందనీవు తెలిపారు. కావున ఈ సదావకాశాన్ని 25 నుండి 33 సంవత్సరముల గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కొత్తగూడెంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ యూనిటీ లో డిగ్రీ బి.టెక్ చదివిన నిరుద్యోగ యువతీ, యువకులకు అవకాశం కల్పించడం జరుగుతుంది జీతము రూ 17,500 నుండి రూ 35వేలు వరకు ఉంటుందని తెలియజేసారు.

# ఇండ్ల అర్హుల జాబితాలో పేర్లు లేవని వాటర్ ట్యాంక్ పై నిరసన

## -ఇండ్లను మంజూరు చేసి న్యాయం చెయ్యాలని డిమాండ్
## -నచ్చచెప్పి ఆందోళన చేస్తున్న వారిని కిందకు దించిన పోలీసులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



మండలంలోని బేతాలపాడు గ్రామపంచాయతికి చెందిన ముగ్గురు యువకులు ,నలుగురు మహిళలు శనివారం రేగళ్ల తండాలోని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి నిరసన తెలిపిన ఘటన చోటు చేసుకుంది. తమకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయలేదని, అసలు లబ్ధిదారులమైన తమను విస్మరించారని ఇందిరమ్మ కమిటీ, అధికారులకు వ్యతిరేకంగా వాటర్ ట్యాంక్ పై నినాదాలు చేశారు.
తమకు ఇండ్లను మంజూరు చేసే వరకు నిరసన చేస్తామని వాటర్ ట్యాంక్ పై కూర్చున్నారు. సమాచారం తెలిసిన జూలూరుపాడు పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. ఏఎస్ఐ మల్లయ్య నిరసన తెలుపుతున్న వారితో చర్చించి ఆందోళనను విరమింప చేశారు.

# 7 మంది మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు వేయి రూపాయలు జరిమానా విధించిన న్యాయస్థానం: ట్రాఫిక్ ఏసీపీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):** మైనర్లకు వాహనాల ఇచ్చినందుకు ఏడు గురు మైనర్ల తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా గౌరవ శ్రీమతి బి. నాగలక్ష్మి (4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనం నడిపిన మరో వ్యక్తి కి రెండు వేల ఐదు వందల రూపాయలు విధించినట్లు తెలిపారు.కావున మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు.మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు.

# 49వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన

## -కార్పొరేటర్ దుద్దుకూరి ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



ఖమ్మం నగరంలోని 49 వ డివిజన్ అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. డివిజన్ లోని స్థానిక మామిల్లగూడెం రామాలయం సెంటర్ లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్ట్రాం వాటర్ డ్రైన్స్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కామర్త మురళి, సాదు రమేష్ రెడ్డి, నాగండ్ల దీపక్ చౌదరి, కన్నం ప్రసన్న కృష్ణ, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ నాయక్, పోటు నాగేశ్వరావు, భాను ప్రకాష్, గోరంట్ల వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -జెండా ఆవిష్కరించిన ఎస్కె చాంద్ పాషా

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఏఐవైఎఫ్ జెండాను కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా ఆవిష్కరించారు.అనంతరం చాంద్ పాషా మాట్లాడుతూ యువతకు విద్య, వైద్య, ఉపాధి హక్కులను కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు.దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో యువత పాత్ర కీలకమైందని,ప్రగతిశీల, అభ్యుదయ భావాలను,దేశభక్తి,లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను పెంచడానికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నిరంతరం కృషి చేస్తుందన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్,చంద్రశేఖర్ ఆజాద్,సుభాష్ చంద్రబోస్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని సమస్యలపై పోరాటం చేస్తూ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పసుపులేటి పవన్,మనోజ్,నజీర్,సురేష్, వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు కవయిత్రి భాగ్యలక్ష్మికి ఆహ్వానం

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులో ఈనెల 10, 11 తేదీలలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 148వ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు, సాహితి పట్టాభిషేక మహోత్సవానికి ఖమ్మం జిల్లా నుండి కవయిత్రి, రచయిత సిద్ధగాని భాగ్యలక్ష్మికి శ్రీశ్రీ కళావేదిక సంస్థ అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా కవయిత్రి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తనను ఆహ్వానించినందుకు ఎంతో సంతోషంగా ఉందని, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డిప్యూటీ సీఎం భట్టి ని కలిసిన రాపర్తి శరత్

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను శనివారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 50 డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి శరత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఘనంగా ఐఎన్టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




జెండా ఆవిష్కరించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో ఐఎన్ టియుసి 79 ఆవిర్భ దినోత్సవం ఫిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శనివారం ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియాలో ని సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ డిపార్మెంట్లు, కొత్తగూడెం లోనిపాయిన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్మెంట్లలో ఏర్పాటు చేసిన ఐఎన్టియుసి ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెంపారియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ పాల్గొని జెండా ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఐఎన్టియుసి 79వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులకు కారుణ్యం ఉద్యోగాలు పొందేందుకు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచి, డివిఎ అర్ ఉద్యోగులకు బోనస్ రూ 5వేలు ఇప్పిచ్చి న ఘనత ఐఎన్టియుసి దేనని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో సింగరేణి సిఎండి, ఐఎన్టియూసీ సెక్రెటరీ జనరల్, నాయకుల కలిసి ఒడిస్సా ప్రభుత్వంతో చర్చించి ఒప్పించి సింగరేణి సంస్థ ద్వారా నైని బ్లాక్ ఓపెన్ చేయించి బొగ్గు ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఇది కేవలం కాంగ్రెస్ ప్రజా పాలన వల్ల సాధ్యమైందని,సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో త్వరలో ప్రారంభం కానున్న వి.కే ఓ.సి.పి, ఇల్లందులో ఓసిపి, ప్రారంభోత్సవం త్వరలో జరుగుతున్నందున రాబోయే రోజులలో సింగరేణి సంస్థ పురోగతి సాధించడంలో ముందు ఉంటుందన్నారు. ఐఎన్టియూసీ యూనియన్ నాయకులు ప్రతి కార్మికుడికి అందుబాటులో ఉంటామని,సేవ కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ సింగరేణి సంస్థకు ముందుకు తీసుకుపో యే విధంగా సహకరిస్తామన్నారు. సింగరేణి కార్మి కుల హక్కుల పరిరక్షణలో ఐఎన్టియుసి ఎల్ల వేళలా ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ మెంబర్స్ భూటిక రాజేశ్వరరావు, కాలం నాగభూషణం, జీదుల రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్ ఎం అశోక్, విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, సైమన్, పోశం శ్రీనివాస్, ట్రెజరర్ భీముడు, ఫిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, గోపు కుమార స్వామి, ఎం.డి. సత్తార్ పాషా, ఈ మోహన్ రెడ్డి, సిహెచ్ సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సంఘవిర ఐమన్స్, వెంకటస్వామి, జల్లి కిరణ్, కలవల శ్రీనివాస్, వై శంకర్, అసిస్టెంట్ సెక్రటరీ భరత్,జయరాజ్, దేవిడ్ రాజ్, చందులాల్, దుర్గా సింగ్, రామారావు, నాయకులు కే.జీ శ్రీనివాస్, వసంత్, కుమార్ స్వామి, వల్లాల సాంబమూర్తి,హరియా,బాలు, సీతారాం, సాంబయ్య, రామస్వామి, రవి, వై రవి, వెంకట్ రామ్, శ్రీమన్నారాయణ, గోపాల్, సత్యనారాయణ, కిషన్, పద్మపతి, స్పందన, వాసంతిక, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు పిట్ కమిటీలు, మైన్స్ కమిటీ, టెంపుల్ కమిటీ, సేఫ్టీ కమిటీ, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, డివిఎల్ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి




## 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని తొలగించాలి

## అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తికి పూర్తిగా అనుకూలంగా ఉండే మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీఎన్.బలరామ్ ఏరియాల జనరల్ మేనేజర్ లను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో ఆయన ఉత్పత్తి, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ లక్ష్యాలు సాధించాలని చైర్మన్ సూచించారు.ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకులో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన రీత్యా వీరి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని, ఒక భూగర్భ గనిని ఎంపిక చేయాలని, ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళల చేతనే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా, నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కనుక నాణ్యతపై కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పూర్తి పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ, పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, జీఎం (సీపీపీ) ఎ.మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం మార్కెటింగ్ రాజశేఖర రావు, కార్పొరేట్ జీఎం లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# మండల పరిధిలో పిచ్చికుక్కల బెడద

కరకగూడెం, సూర్య (మేజర్న్యూస్)– మండలంలోని తాటిగూడెం గ్రామంలో శనివారం ఉదయం పిచ్చికుక్క ఉన్మాదానికి సంబంధించిన ఘటన కలకలం రేపింది. తాటిగూడెం గ్రామ నివాసి గాంధర్ల నరసయ్య తన ఇంట్లో పండుకొని విశ్రాంతి తీసుకుంటుండగా, పిచ్చికుక్క ఒక్కసారిగా ఇంట్లోకి ప్రవేశించి అతనిపై దాడి చేసింది.ఈ దాడిలో నరసయ్యకు ముఖం, చేతులు, కాళ్లపై తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను స్థానిక కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఈ ఘటనతో గ్రామ వాసుల్లో ఆం భయాందోళనకు గురయ్యారు. గ్రామంలో మరో పిచ్చికుక్కల బెడద ఉండకూడదని, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు, పంచాయతీకి విజ్ఞప్తి చేస్తున్నారు.



# నవయుగ భారతదేశంలో అసమానతలను అంతమొందించాలి

## భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

## దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండించాలి

## మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్



అశ్వపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– భారతదేశంలో అసమానతలు వివక్షతలను రూపుమాపాలని, దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులను, అఘాయిత్యాలను అరికట్టాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పరమ ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవయుగ దేశంలోని శాంతి భద్రతలను నెలకొల్పాలని, ప్రశాంత వాతావరణం నడుమ సుపరిపాలన అందించాలన్నారు. జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ నాయకులు అద్దంకి దయాకర్, రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్, భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తిల ఆదేశాల మేరకు మాట్లాడుతూ దేశ పరిరక్షణ అంబేద్కర్ వాదాన్ని సమన్యాయంగా పరిష్కరించేందుకు శాంతి యుతమైన వేదిక కావాలని కోరారు. దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, పలు గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అధునాతన యుగంలోనూ, అంటరానితనాలు పెట్రేగిపోవడం మూర?త్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. కంప్యూటర్ యుగంలో ఇస్రో పరిజ్ఞానం ఉన్న భారతదేశంలో కులమతాల మధ్య రాజకీయ పార్టీల మధ్యన దళిత క్రిస్టియన్, ముస్లిం వెనుకబడిన వర్గాలు వివక్షతకు, కులదాడులకు, గురికావాల్సిన దుస్థితి ఏర్పడడం దేశ ప్రజలు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. భారతదేశం, లౌకిక రాజ్యమని, భిన్నత్వంలో ఏకత్వంగా అనేక వర్గ వర్ణ ప్రజలున్నప్పటికీ, ఐకమత్యమే మహాభాగ్యమంటూ భారతీయ ప్రజలు సోదర భవంతో, జీవిస్తున్నారని, కానీ కొన్ని పార్టీ కుల మతాల మధ్య విభేదాలను సృష్టిస్తూ, రక్తసిక్తంతో మానసిక దాడులకు పాల్పడడం, అత్యంత బాధాకరమన్నారు, సామాన్య ప్రజలపై జరుగుతున్న భౌతిక దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు రాజ్యాంగ పరిరక్షణకు కులమతాలకతీతంగా ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఏదేమైనా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో కులమత రాజకీయాలు ఎక్కువయ్యాయని, భూమి, అధికారం, ఆర్థిక లావాదేవీల పట్ల ఉన్నమక్కువ దేశ ప్రజల మీద బిజెపి ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. దేశవ్యాప్తంగా భవిష్యత్ తరాల ప్రజలకు తమ మత భోధనలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునే, సమన్యాయ పరిపాలనతో, చట్టాలను అవగాహన చేసుకుంటూ, సంబంధిత పాలకులు పనిచేసేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సీనియర్ న్యాయవాది ఆళ్ల గురు ప్రసాద్ రావు మృతికి ఫుల్ కోర్ట్ రిఫరెన్స్



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– సీనియర్ న్యాయవాది, కమ్యూనిస్టు భావజాలానికి నిబద్ధుడైన ఆళ్ల గురు ప్రసాద్ రావు శనివారం ఉదయం విశాఖపట్నంలో పరమపదించారు. ఆయన మృతిపట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల సంఘం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది.వారి మృతికి సంతాపంగా శనివారం ఉదయం జిల్లా కోర్టు హాల్లో ఫుల్ కోర్ట్ రిఫరెన్సును బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి. వసంత్ ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి పి. వసంత్ మాట్లాడుతూ గురు ప్రసాద్రావు అనేకమందికి ఉచితంగా న్యాయసేవలు అందించి, కొత్తగూడెం న్యాయవాద వృత్తిలో తనదైన స్థానం సంపాదించుకున్న గొప్ప న్యాయవాది. అటువంటి వ్యక్తిని కోల్పోవడం న్యాయవ్యవస్థకు తీరనిలోటు” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎస్. సరిత, కె. కిరణ్ కుమార్, సుచరిత, కె. సాయిశ్రీ, బి.రవికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు పలివెల గణేష్ బాబు, వై. ఉదయ భాస్కర్ రావు, వై.బాబురావు, కే. పుల్లయ్య, పోసాని రాధాకృష్ణమూర్తి, రమేష్ కుమార్ మక్కాడ్, జె. శివరాం ప్రసాద్, చంద్ర నరేంద్ర తదితరులు మాట్లాడుతూ గురు ప్రసాద్ రావుతో తమకు ఉన్న అనుబంధాన్ని, ఆయన చేసిన న్యాయసేవలను గుర్తుచేసుకున్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జె గోపికృష్ణ ప్రధాన కార్యదర్శి బి మాధవరావు, మహిళా ప్రతినిధి అడపాల పార్వతి క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగింపులో రెండు నిమిషాల మౌనం పాటించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, లా ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# కుల గణన నిర్ణయం అద్వితీయం.. అమోఘం

-కేంద్ర ప్రభుత్వానికి బీసీ వర్గాలు రుణపడి ఉంటాయి

-బిసి జెఎసి అధ్యక్షులు పాల్వంచ రామారావు

-పూలే-అంబేద్కర్ అధ్యయనవేదిక కృతజ్ఞతా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి

-పకడ్బందీగా కార్యాచరణ చేసి అందరికీ సామాజిక న్యాయం జరిగేలా చూద్దాం ... నెల్లూరి

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం అద్వితీయం, అమోఘమని బీసీ జెఏసి అధ్యక్షులు పాల్వంచ రామారావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కేబినెట్ రాబోయే జనగణనలోనే కుల గణనను కూడా పూర్తి చేయాలని నిర్ణయించిన సందర్భంగా గత రెండు రోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓబీసీ వర్గాలు మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబురాలు నిర్వహించుకుంటున్నాయి. అందులో భాగంగా పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఓబీసీ కులాలకు చెందిన పలువురు నేతలు మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఖానాపురంలోని సంఘం కార్యాలయంలో శనివారం అత్యవసరంగా సమావేశమయ్యాయి. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దగాకోరు కాంగ్రెస్ ఓటు రాజకీయం చేస్తూ ఇంతకాలం కుల గణన ప్రస్తావన లేకుండా కుట్రపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. బీహార్ ఎన్నికల కోసమే బీజేపీ కుల గణనను ముందుకు తెచ్చిందని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ఆరాష్ట్రంలో కుల గణన జరిగిన విషయాన్ని తెలుసుకోవాలని, నోటికొచ్చినట్లు మాటలు జారితే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కేవలం ముస్లింల ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ ఇంతకాలం కుల గణనను విస్మరించిందని, ఇప్పుడేదో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతోనే ఈ ప్రక్రియ ప్రారంభమైం దంటూ.. అందుకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు పాలాభిషేకా లు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఏప్రభుత్వంలో ప్రజలు ఎలాంటి మేలు జరుగుతుందనే విషయాన్ని అందరూ గమనిస్తున్నారని, మాయ మాటలు చెప్పినంత మాత్రాన అబద్దాలు నిజాలు కావాలని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, తమిళనాడు సహ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనమం డలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డిలకు బిజెపి ఖమ్మం జిల్లా తరుపున కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కుల గణనకు సహకరించడం ద్వారా ఓబీసీ కులాలకు సామాజిక న్యాయం కోసం తోడ్పాటునందించాలని ఈ సందర్భంగా కుల సంఘాలను కోరారు. అనంతరం బిసి జెఏసి అధ్యక్షులు పాల్వంచ రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ఓబీసీ కుల సంఘాలు స్వాగతిస్తున్నాయని, ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కుల గణనకు తమ తోడ్పాటు ఖచ్చితంగా ఉంటుందని, ఎవరైనా అడ్డుపడితే బీసీ జెఏసీ తరుపున పోరాటాలు చేయడానికైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ సందర్భ ంగా మద్దతు ప్రకటించిన పాల్వంచ రామారావుకు బిజెపి జిల్లా అధ్యక్షు లు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు టివి.రాజు, బివి.రాఘవులు, పెరుగు వెంకట రమణ, రమేష్ పాల్గొన్నారు.




# మున్నేరు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించండి

-హైకోర్టు ఉత్తర్వులు జారీ

-హైకోర్టు తీర్పును గౌరవించండి

-విలేకరుల సమావేశంలో అల్లిక వెంకటేశ్వరరావు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని అప్పటివరకు పనులు చేపట్టరాదని స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని మున్నేరు భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత రెండు దఫాలుగా ఖమ్మం మున్నేరుకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చిందని, ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద పది అడుగుల మేర చెక్ డ్యాం కట్టడం వల్ల వరద నీరు బ్యాక్ కు ప్రవహించి అనేక నివాస గృహాల్లో కి నీరు వచ్చి చేరిందని తెలిపారు. చెక్ డ్యాం వల్ల ప్రకాష్ నగర్ కూడా కూలిపోయే ప్రమాదం ఉందని గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా కూడా ఫలితం లేకుండా పోయిందని, డ్యామ్ ఎత్తు తగ్గిస్తే పరివాహక ప్రాంతాలకు వరద నీరు రాదని అదేవిధంగా బ్రిడ్జి కూడా సేఫ్ గా ఉంటుందని పేర్కొన్నారు. వరద ప్రవాహం నుంచి తప్పించేందుకు ప్రభుత్వం కాంక్రీట్ వాల్ ను ప్రస్తుతం నిర్మిస్తుందని, దీనివల్ల అనేకమంది భూ నిర్వాసితుల ఇండ్లు ఇళ్ల స్థలాలు కోల్పోతున్నాయని, బాధ్యతలకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఇల్లు కలిగి ఉన్న వారికి రెండు ప్లాట్లు ఇస్తామని, ఖాళీ స్థలం ఉన్నవారికి ప్లాటు ఇస్తామని అవి కూడా ఖమ్మం నగరానికి దాదాపు 6 కిలోమీటర్ల దూరంలో ఇస్తామని అధికారులు చెప్పడం సరైనది కాదన్నారు. రవాణా సౌకర్యం లేని, సుదూర ప్రాంతంలో ఖాళీ స్థలం ఇస్తామని చెప్పడం బాధితులను తీవ్ర అన్యాయానికి గురి చేయటమే అవుతుందని, ఇల్లు కోల్పోయిన వారికి రెండు ఫ్లాట్లు ఇస్తే భాదితులుఎలా ఇండ్లు కట్టుకుంటారని, కట్నం కింద కూతురికి ఇచ్చిన ఫ్లాట్లు కోల్పోతే జనసంచారం లేని సుదూర ప్రాంతాల్లో విలువ లేని స్థలాన్ని ప్లాటుగా ఇస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. కాయ కష్టం చేసుకుని ఇల్లు నిర్మించుకుంటే వాటి విలువ ఎక్కువగా ఉంటుందని కానీ భూమికి విలువలేని ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఇస్తామని చెప్పటం వల్ల కొత్తగా మళ్లీ ఇల్లు నిర్మించుకోవాలంటే సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. 90 కోట్లు ప్రభుత్వం పరిహారం కింద డబ్బు విడుదల చేసిందని ఆ డబ్బుతో అభివృద్ధి పనులు చేస్తామని అధికారులు ప్రకటించడం బాధ్యతలకు కేవలం డబ్బు ఇవ్వకుండా ఖాళీ స్థలాలు మాత్రమే ఇస్తామని అవి కూడా ఒకరికి ఒకరకంగానూ మరో ప్రాంతంలో మరో రకంగానూ అధికారులు వ్యవహరించడం సరి అయింది కాదన్నారు. మున్నేరు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని అందుకు హైకోర్టు భూమిర్వాసితులకు అండగా తీర్పు వచ్చిందని, కాంట్రాక్టర్లు తక్షణమే పనులు నిలిపివేయాలని, బాధితులకు పరిహారం చెల్లించిన అనంతమే కాంక్రీట్ పనులు చేయాలని హైకోర్టు స్టే విధించింది అని అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేవరకు ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిహారం చెల్లించే వరకు పనులు నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రమణ, జ్యోతి, పేరమ్మ, నాగేశ్వర రావు, ప్రసాద రావు, సత్య నారాయణ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

-అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు

-105 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణానికి 21 వేల కోట్ల రూపాయలు

-యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు మెరుగైన విద్యా, వైద్యం అందించడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం బ్రాండ్ గా ఉన్నటువంటి యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేసుకుని, వీటి ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే%శీ%దుకు ఈ పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సంకల్ప బలంతో ముందుకు తీసుకుని వెళ్లాలనే ఆలోచనతో ప్రభుత్వం మొదట 58 సమీకృత గురుకులాలను మంజూరు చేసిందన్నారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలను దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేశామని, కనీసం 25 ఎకరాలలో విస్తారంగా ఈ గురుకులాలు నిర్మిస్తున్నామని, వీటిలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్, అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, మంచి నైపుణ్యం, ప్రావీణ్యాలు గల ఉపాధ్యాయులను ఇక్కడ నియమిస్తామని, నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా శిక్షణ అందిస్తామని అన్నారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా 105 స్కూల్ ల కొరకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఈ పాఠశాలలను నిర్మించనున్నామని అన్నారు. భవిష్యత్తులో దేశంలోని ప్రతి రాష్ట్రం మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడి విద్యను మోడల్ స్టడీ చేసే విధంగా ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రతి రూపాయి పోగు చేసి ప్రజల భవిష్యత్తు మెరుగు పరచడం కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ విన్సెంట్ రావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, బోనకల్ తహసీల్దార్ పున్న%శీ%చందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మంత్రులారా... స్పందించండి

- కన్నీరు పెడుతున్న కర్షకుడు, - దోబూచులాడుతున్న పకృతి

-కష్టం కాజేస్తున్న మిల్లర్లు, సిబ్బంది

-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

రైతులం,రైతు బిడ్డలం అని చెప్పుకునే మంత్రులారా... స్పందించండి. రేయనకా,పగలనకా.. ఎండనక,వాననక ఆరుగాలం శ్రమించి పంట పండిస్తే,పండిన పంటను అమ్ముకోవడానికి అకచాట్లు పడాల్సిన పరిస్థితి నెలకొందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.శనివారం తల్లాడ మండలం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అన్నారుగుడెం,నరసింహారావు పేట,గోపాల్ పేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులు లను పరిశీలించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ జిల్లానుంచే ముగ్గురు మంత్రులు ఉన్న కర్షకుడి కన్నీరు మాత్రం తుడవలేకపోతున్నారని, ఒకవైపు పకృతి రైతులతో దోబూచులాడుతుంటే మరోవైపు ఇదే అదునుగా భావించిన మిల్లర్లు, కొలుగోలు కేంద్రం సిబ్బంది మిలాకత్ అయ్యి రైతుల కష్టాన్ని కాజేస్తున్నారని ఆరోపించారు.జిల్లా అధికారులు, మంత్రుల మాటలు పేపర్లకే పరిమితమయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు.గడిచిన ఇరవై రోజులు నుంచి ధాన్యం రాసులు పోసి కొనుగోలు కోసం రైతులు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కునుకు కేంద్రాలుగా మార్చారని అన్నారు.కొన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు సరఫరా చేయకపోవడంతో కాటాలు వేయడం లేదని,కాటాలు వేయాలంటే గన్ని సంచులు అవసరమైన మేరకు రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అకాల వర్షాలతో రైతులు ఉదయం 10 గంటలకు వరకు ధాన్యం ఆరబెట్టి సాయంత్రం 3 గంటల నుంచి రాసులు పోగు వేయడం,వర్షం కు తడవకుండా పట్టాలు కప్పడం నిత్యకృత్యం అయింది అన్నారు.

పగలు తీవ్ర ఎండలు,రాత్రి ఉరుములు మెరుపులు గాలి దుమారం,వర్షం తో రైతులు అగచాట్లు పడుతున్నారు అని మరోవైపు మిల్లర్లు ఇదే అవకాశంగా క్వింటాలకు ఐదు నుంచి పది కేజీలు తరుగు పేరుతో కటింగ్ పెట్టడం జరుగుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ,లక్షల క్వింటాళ్ల ధాన్యం వర్షాలకు తడిసి రైతు నష్టపోయే పరిస్థితి ఉందని జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తమ బాధ్యతగా భావించి ధాన్యం రైతులకు నష్టం జరగకుండా యుద్ద ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే రైతుల పక్షాన రైతు సంఘం ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు మోహన్ రావు,మహిళా రైతు జిల్లా కో కన్వీనర్ బొంతు సమత,పేరసాని వెంకటేశ్వర్‌రావు,పుల్లి వెంకట నరసయ్య, కృష్ణయ్య,చీకటి వెంకటేశ్వరరావు,కృష్ణ రాజేష్, మహిళా రైతులు పాల్గొన్నారు.



## న్యాయం చేయండి.....

-ఇంటి సరిహద్దులు తేల్చండంటూ ఎమ్మార్వో, ఎంపీడీఓకి వినతిపత్రం

కల్లూరు మే 3(సూర్య న్యూస్): ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న ఇంటి స్థలం వివాదాస్పదంగా మారిన ఘటన మండల పరిధిలోని తూర్పు లోకారంలోని





చోటుచేసుకుంది. బాధితులు చెప్పిన వివరాల ప్రకారం ఇంటి నెంబర్ 1-82/1 గల రేకుల షెడ్డులో ఇలారపు మధు, తండ్రి నగేష్ తన భార్య ముగ్గురు పిల్లలు నివాసం ఉంటున్నారు. ఆ ఇంటిని తన బాబాయి కుమారుడైన ఇలారపు శివ వద్ద కొనుగోలు చేశాడని తెలిపారు. ఏప్రిల్ 25 వ తారీఖున అదే గ్రామానికి చెందిన తడికమళ్ల కృష్ణ మరియు మరో వ్యక్తులు కలిసి మా రేకుల షెడ్డు ను ధ్వంసం చేసి మాపై దాడి చేసి మమ్ముల్ని బయటకు వెళ్ళగొట్టారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత మే రెండవ తేదీన పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన జాబిశెట్టి చిన్న శ్రీను, పెద్ద శ్రీను, మాడిశెట్టి చిన్న శ్రీను వచ్చి దోజర్ తో పడి ఉన్న రేకుల షెడ్డు ను పక్కకు నెట్టడం జరిగిందని తెలిపారు. గ్రామానికి చెందిన తడికమళ్ల కృష్ణ, లలిత దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఆ ఇంటిని నా స్థలంలో కట్టేందుకు కుట్రపూరితంగా నాపై దౌర్జన్యానికి దిగుతూ నన్ను, నా పిల్లల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. నాకు ఆ స్థలం తప్ప మరే ఆధారం లేదని ఉన్న ఇల్లుని పడగొట్టడంతో పక్కనున్న ప్రభుత్వ పాఠశాలలో నా ముగ్గురు పిల్లలతో తలదాసుకుంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్థలంలో తడికమళ్ల కృష్ణ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మించకుండా నిలిపివేయాలని అధికారులను వేడుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా వివాదంగా మార్చిన నా స్థలాన్ని సర్వే చేయించి నా ఇంటి సరిహద్దులను గుర్తించి నాకు న్యాయం చేయాలని శనివారం స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడికి, ఎంపీడీవో చంద్రశేఖర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. వివాదాస్పదంగా మారిన భూ సమస్యను అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుకున్నారు.

## కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారో కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలి

- జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- దేశంలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వము చేసిన ప్రకటనను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో, రాజ్యసభలో, దేశంలోని ప్రతి వేదిక మీద దేశంలో కుల గణన జరగాలని తద్వారానే దేశంలో వెనుకబడిన కులాలకు న్యాయం జరుగుతుందని పోరాటాలు చేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడం వల్లే ప్రభుత్వం దిగివచ్చి ప్రకటన విడుదల చేసినట్లు వేజెండ్ల సాయికుమార్ తెలిపారు. దాదాపు గా ప్రతి నిత్యం రాహుల్ గాంధీ ప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ, కులగణన పై పోరాడుతున్నారని , కేంద్రం లక్ష్యపెట్టకపోవడము తో రాహుల్ గాంధీ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో ప్రభుత్వం కులగణన చేపట్టిందని, తెలంగాణలో కులగణన చేపట్టడం దేశంలోని ప్రతి రాష్ట్రాన్ని ఆకర్షించిందని, అన్ని రాష్ట్రాలలో ప్రజలు కులగణన చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేయటం మొదలుపెట్టడంతో, కేంద్ర దిగివచ్చి జనగణన తో పాటు కులగణ న చేపడతామని ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటు బ్యాంకు రాజకీయాల



కోసం బిజెపి వేసిన ఎత్తుగడలా కూడా ఉందని కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలియ జేయాలని అన్నారు. దేశం లో ఏయే కులాలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తేలితేనే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.

## ప్రేమలకు నిలయమే పునీత లూర్దు మాత

- ఖమ్మం జిల్లా బిషప్ తండ్రి సగిలి ప్రకాష్..

కల్లూరు మే03(సూర్య న్యూస్): ప్రేమ,కరుణ,శాంతి, దయ హృదయాలు కలిగిన మాత పునీత లూర్దు మాత అని ఖమ్మం పీఠాధిపతులు మహా ఘన బిషప్ సగిలి ప్రకాష్ తండ్రి అన్నారు. శనివారం కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామములో కల్లూరు విచారణ గురువులు రెవ ఫా. సురేష్ జోషి ఆధ్వర్యంలో ఖమ్మం విషవు తండ్రికి ఘనంగా ఆహ్వాన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా పూలమాలలతో కోలాట బృందంతో ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం పునీత లూర్దు మాత దేవాలయం ప్రాంగణంలో లూర్దు మాత గ్రోటోను ప్రారంభించారు. అనంతరం దివ్య పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ ప్రేమ శాంతి సమాధానం సహాయ హృదయం నిరంతరం ఏసుప్రభు యొక్క ప్రేమ బాటలో నమ్మినవారికి దీవెనల ఫలాలు, లూర్దు మాత యొక్క గొప్పతనానికి నిదర్శనమని , అనారోగ్యంతో బాధపడే వారికి మంచి ఆరోగ్యాన్ని ఇచ్చే అమ్మగా, సంతానం లేని వారికి సంతాన సౌభాగ్యాన్ని అందించే మాతగా,కఠిన హృదయాలలో మార్పున ప్రేమలకు నిలయంగా నిలిచే తల్లిగా, ఆమె యొక్క ఘన కీర్తికి నిలయమని కొత్తగూడెం ప్రొవిన్షియల్ రెవరెండ్ ఫాదర్ అమృత రాజు అన్నారు, అనంతరం లూర్దు మాత పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిషప్ హౌస్ సెక్రటరీ రెవరెండ్ ఫాదర్ విజయ్, ఫాదర్ ఆనంద్, రెవరెండ్ ఫాదర్ జానేష్, రెవ .ఫాదర్ విజయ్, కల్లూరు విచారణ సిస్టర్స్ జ్యోతి, సునీత, ప్రముఖ లాయర్ పప్పుల రత్నాకర్, కల్లూరు విచారణ ప్యారిస్ కమిటీ, కోలాట బృందం, మర్యా దళం, పేరువంచ పునీత లూర్దు మాత సంఘస్తులు,కల్లూరు విచారణ ఉపదేశకులు, సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.







## వడ్లు కొనుగోలులో నిర్లక్ష్యం విడనాడాలి... ఖాసిం

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



వడ్లు కొనుగోలు లో ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్కే ఖాసీం ప్రభుత్వాన్ని నిలదీశారు.మండలంలోని గుబ్బగుర్తి,మల్లుపల్లి,కొణిజర్ల గ్రామాల్లో ఆయన పర్యటించి కల్లాల లో వున్న వడ్ల ను పరిశీలించారు.వడ్లను ప్రభుత్వం కొనక ప్రైవేటు వాళ్లకు ధర తగ్గించి అడ్డంగా అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపరించిందని రైతులు ఆయనతో వాపోయారు. ఈ సందర్భంగా ఖాసీం మాట్లాడుతూ పంట ఏకముందే ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చిన ప్రకారంగా ప్రభుత్వం కొనటం లేదని అకాల వర్షాలు వల్ల కల్లాల లో వున్న దాన్య తడిసిపోవటంతో రైతులు ఆందోళన పడుతున్నారన్నారు.మండలంలో ఇంకా సగం ఒడ్లుఅమ్ముకునే పరిస్థితి లేక రైతులు వద్ద ఉన్నాయని అన్నారు.ప్రభుత్వం స్పందించి కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం మండల కార్యదర్శి పఠాన్ ఖాసింఖాన్. చల్ల ఉపేందర్. రైతులు. ధరావత్ లాలు.చింతల వెంకన్న. చింతల నరసింహా, బానోత్ భీమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమలకు నిలయమే పునీత లూర్దు మాత

**– ఖమ్మం జిల్లా బిషప్ తండ్రి సగిలి ప్రకాష్..**



**కల్లూరు మే03(సూర్య న్యూస్):**
ప్రేమ,కరుణ,శాంతి, దయ హృదయాలు కలిగిన మాత పునీత లూర్దు మాత అని ఖమ్మం పీఠాధిపతులు మహా ఘన బిషప్ సగిలి ప్రకాష్ తండ్రి అన్నారు. శనివారం కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామములో కల్లూరు విచారణ గురువులు రెవ ఫా. సురేష్ జోషి ఆధ్వర్యంలో ఖమ్మం విషపు తండ్రికి ఘనంగా ఆహ్వాన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా పూలమాలలతో కోలాట బృందంతో ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం పునీత లూర్దు మాత దేవాలయం ప్రాంగణంలో లూర్దు మాత గ్రోటోను ప్రారంభించారు. అనంతరం దివ్య పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ ప్రేమ శాంతి సమాధానం సహాయ హృదయం నిరంతరం ఏసుప్రభు యొక్క ప్రేమ బాటలో నమ్మినవారికి దీవెనల ఫలాలు, లూర్దు మాత యొక్క గొప్పతనానికి నిదర్శనమని , అనారోగ్యంతో బాధపడే వారికి మంచి ఆరోగ్యాన్ని ఇచ్చే అమ్మగా, సంతానం లేని వారికి సంతాన సౌభాగ్యాన్ని అందించే మాతగా,కఠిన హృదయాలలో మార్పున ప్రేమలకు నిలయంగా నిలిచే తల్లిగా, ఆమె యొక్క ఘన కీర్తికి నిలయమని కొత్తగూడెం ప్రొవిన్షియల్ రెవరెండ్ ఫాదర్ అమృత రాజు అన్నారు, అనంతరం లూర్దు మాత పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిషప్ హౌస్ సెక్రటరీ రెవరెండ్ ఫాదర్ విజయ్, ఫాదర్ ఆనంద్, రెవరెండ్ ఫాదర్ జానేష్, రెవ .ఫాదర్ విజయ్, కల్లూరు విచారణ సిస్టర్స్ జ్యోతి, సునీత, ప్రముఖ లాయర్ పప్పుల రత్నాకర్, కల్లూరు విచారణ ప్యారిస్ కమిటీ, కోలాట బృందం, మర్యా దళం, పేరువంచ పునీత లూర్దు మాత సంఘస్తులు,కల్లూరు విచారణ ఉపదేశకులు, సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ కు చెందిన పాల్వాయి సీతారామారావు నూతన గృహప్రవేశం జరిగింది. ఈ సందర్భంగా శనివారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి ప్రత్యేకంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాదరావు, దనాల శ్రీకాంత్, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలో అక్రమాలపై అన్నెం కోటారెడ్డి ఫిర్యాదు

**–విచారణ చేపట్టిన అధికారులు, –సొసైటీ సీఈఓ సస్పెన్షన్**

**–అవినీతిలో భాగస్వామ్యులపై కూడా చర్యలు తీసుకోవాలంటున్న రైతన్నలు**




Rc. No.1236/2024-C,
Dated:25.04.2025.

Office of the
District Cooperative Officer,
Khammam.

MEMO

Sub: Coop. Department – Primary Agricultural Cooperative Credit Society Ltd., Kurnavalli of Thallada Mandal- Allegations against the President , Vice President and Secretary of the Society in construction of Rice Mill-Inquiry u/s 51 of TCS Act-Petition communicated-Reg.

Ref: 1.This office procdgs Rc. No. 1236/2024-C, dated:
2.Petition of Sri. Annem Kota Reddy and (2) others. Dated:19.04.2025

The immediate attention of the Inquiry Officer, PACS Ltd. Kurnavalli is drawn to the reference 2nd cited ( copy enclosed), wherein Sri. Annem Kota Reddy and (2) others have alleged certain allegations against Society and requested to inform them while conduct of Inquiry.

Hence, he is directed to inform the Petitioners while conduct of Inquiry of PACS Ltd. Kurnavalli, go through the contents of Petition and incorporate the findings in his report.

Encl: As above.

JR/District Cooperative Officer,
Khammam

To
Sri A.Srinivas, Deputy Registrar/OSD, District Cooperative Central Bank Ltd., Khammam.
Copy to Annem Kota Reddy and (2) others for information.

Kurnavalli
Thallada (M) 507167

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–**
మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘం లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై గత నెల 25వ తేదీన మండల మాజీ వైస్ ఎంపీపీ అన్నెం కోటారెడ్డి,సొసైటీ డైరెక్టర్ పోతురాజు కోటయ్య జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన జిల్లా అధికారులు విచారణ జరిపించి సొసైటీ సీఈవో ఒగ్గు నరసింహారెడ్డిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, భూమిలేని రైతులకు సైతం నకిలీ పహానిలతో రుణాలు మంజూరు చేయడమే కాకుండా రుణమాఫీ, అభివృద్ధి పనులలో లో కూడా చేతివాటం చూపించారని పెద్ద ఎత్తున ఆరోపణలు రావడం,సుమారు రెండు కోట్ల నాబార్డ్ నిధుల అంచనా తో నిర్మాణంలో ఉన్న రైస్ మిల్ నిర్మాణ దశలోనే కుప్పకూలిపోవడంతో వారు జిల్లా అధికారులకు మంత్రులకు ఫిర్యాదు చేశారు.కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన అవినీతి ఆరోపణలలో భాగస్వాములైన సొసైటీ సిబ్బంది, పాలకవర్గ సభ్యుడి పై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవడమే కాకుండా, రైతుల సొమ్ముని రికవరీ కూడా చేయాలని వారు అధికారులను వేడుకుంటున్నారు.

## నేడు విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
విశ్వకర్మ కమ్యూనిటీ ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లోని శ్రీశ్రీశ్రీ హోటల్లో ఆదివారం విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు వేదాస్ జిల్లా అధ్యక్షులు చిన్నోజు పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదికలో విశ్వబ్రాహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పెళ్లి కావలసిన వధూవరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మధ్యాహ్నం 2 గంటల నుండి నిర్వహించనున్న ఈ వివాహ పరిచయ వేదికలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి స్వయంగా వధూవరులు వారి తల్లిదండ్రులు, బంధువులు అధిక సంఖ్యలో హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని విశ్వబ్రాహ్మణులు తమ పిల్లలకు అనుకూలమైన వధూ వరులకై ఈ ఆత్మీయ వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు.

## చింతనిప్పు నరసింహారావుకు ఎంపీ ఆర్ఆర్ఆర్ పరామర్శ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతనిప్పు నరసింహారావును ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి శనివారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఖమ్మంలోని నరసింహారావు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. శస్త్ర చికిత్స జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, చింతనిప్పు కృష్ణ చైతన్య, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం వినతి పత్రం అందజేత



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తమ కులవృత్తిని కాపాడుకునేందుకు ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని కోరుతూ.. నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక బాధ్యులు శనివారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయానికి వచ్చి.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు.
కార్పొరేట్ శక్తుల వారు.. తమ ఉపాధిని దెబ్బతీసేలా సెలూన్ షాపులను ఏర్పాటు చేసుకుంటున్నారని నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్తానని.. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ కు చెందిన పాల్వాయి సీతారామారావు గారి నూతన గృహప్రవేశం నిన్న రాత్రి జరిగింది. ఈ సందర్భంగా శనివారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి ప్రత్యేకంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాదరావు, దనాల శ్రీకాంత్, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

**-ప్రజలు ఉద్యోగులను కాపాడుకోవడం మా భాద్యత**


**-అధైర్య పడి పెడదారి పట్టువద్దని సూచన**

**-సమస్యల పరిష్కారానికి కృషి**

**-ఉద్యోగ సంఘ నాయకులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మార్చి 3 ఖమ్మం నగరం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులే తమకు వెన్నుదన్ను అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు శనివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని తామెల్లపుడు ఉద్యోగుల పక్షాన ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తామన్నారు అలాగే ఉద్యోగులను ప్రజలను కాపాడుకోవాదం తమ బాధ్యత అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటికీ తామ ప్రభుత్వం అదే పద్ధతి కొనసాగిస్తున్నామన్నారు గత పాలకులు చేసిన కొన్ని తప్పిదాలు కారణంగా ఆర్థిక వ్యవస్థ లోహభూఇష్టంగా తయారైందని దాన్ని సవరించే క్రమంలో సమస్యల పరిష్కారం పట్ల జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని వివరిస్తూ వాటి పరిష్కారానికి నిరంతరంగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని వెల్లడించారు ఇంకా పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామ న్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కుల గణన కార్యక్రమం తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు దేశవ్యాప్తంగా కులగలను చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం చరిత్రలో మిగిలిపోయిందని దీనిలో మీ పాత్ర మరువ లేనిదని వెల్లకట్టలేనిదని పేర్కొన్నారు ఇందులో భాగంగా బీసీ కులాలకు నిక్కచ్చి రిజర్వేషన్ అమలు కోసం చేపట్టిన సర్వే సత్ఫలితాలను ఇచ్చిందని ఆ మేరకు రిజర్వేషన్ అమలు ఫలా లు వారికి అందేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తామంతా నిబద్ధతతో కృషి చేస్తున్నామని అలాగే మిగిలిన కులాలకు సంబంధించి కూడా వాస్తవ లెక్కలు రాబట్టేందుకు అవసరమైన సర్వే ద్వారా పూర్తి లెక్కలు తేలాయాన్నారు. ఇందుకోసం నియమించిన ఉద్యోగులు వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని వాటిని పరిశీలించిన మీదట ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా రాజకీయ పదవులు పొందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఉద్యోగులు అధైర్యపడి పక్కదారులు పట్టి ఇబ్బందులకు గురి కావద్దని ప్రతి సమస్య ప్రభుత్వం నిశితంగా పరిశీలించి పరిష్కరించేందుకు ఉన్నత స్థాయి కమిటీలను వేస్తూ ముందుకు నడుస్తోందని దీనికి ఉద్యోగులంతా సహకరించాలని కోరారు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులుగా తమ వంతు బాధ్యత





నిర్వర్తించాలని ఆకాంక్షించారు. మీ సహకారాన్ని మీరు చేసిన త్యాగాన్ని మేము ఎన్నటికీ మరువలేమని మేము ఎల్లప్పుడూ కుటుంబ పెద్దలుగా మీ మేలు కోరే విధంగా బాధ్యత అధికంగా మసులుకుంటామని వివరిస్తూ ఉద్యోగులకు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు, మల్లెల రవీంద్రప్రసాద్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, సగుర్తి ప్రకాష్ రావు, ఎర్ర రమేష్, పర్వతపు శ్రీనివాస్, రవికుమార్, కె. రుక్మారావు, ఎస్. లలిత కుమారి, ఎర్రమల శ్రీనివాస్, బుసా చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్ కుమార్, జంగం లక్ష్మణ్ రావు, వేమిశెట్టి కృష్ణారావు, బెజ్జంకి ఉపేంద్ర చారి, చెర్ల శ్రీనివాస్, ఎస్ కె సైదులు, కందులు విజయ్, దామల్ల వెంకటేశ్వర్లు, (సి ఎం), బందెల లలిత,కామల్ల రవితేజ, ఎన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## SSC రిజల్ట్స్ లో టాప్ మార్క్స్ సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన రాష్ట్ర మంత్రి మరియు జిల్లా కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్,చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజా మ్మిల్ ఖాన్ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంత్రి కి వివరించా రుమే 3వ తేదీ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ని కలవడం జరిగింది. జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ఈ రిజల్ట్స్ లో విజయం సాధించిన విధంగా జీవితంలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యు వి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాస్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ






కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఎస్సి లో టాప్ గ్రేడుల సాధనకే పరిమితం కాక జాతీయస్థాయి పోటీ పరీక్షలైన ఐఐటి, నీట్ ,జె ఎస్ ఓ, ఎన్ టి ఎస్ సి ఒలంపియాడ్ వంటి రేపటి పోటీ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుం దని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యం

**- రాష్ట్ర మంత్రి తుమ్మల, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**-నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని 7వ డివిజన్ లో వరద కాలువ నిర్మాణానికి, 49వ డివిజన్ లో రూ. 50 లక్షలతో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో.. మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికా ప్రకారం.. విశాలమైన రోడ్లు, మెరుగైన డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రజలంతా.. ఇలాంటి అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో.. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొంగల సత్యనారాయణ, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, దీపక్ చౌదరి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణిలో కారుణ్య నియామకాలు..



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా.. ప్రజా పాలనలో సింగరేణి హామీలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం.సింగరేణి కారుణ్య నియామకాల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడంతో పాటు లబ్ధి దారులకు నియామక పత్రాలు అందిస్తున్నాం . వయోపరిమితి పెరిగిన వాళ్లకు కారుణ్య నియామకాలలో అన్యాయం, జాప్యం జరుగుతోంది. ఈ సమస్యను ప్రజా ప్రభుత్వం సానుభూతితో మానవీయంగా ఆలోచించి వయోపరిమితి పెంచి ఈ ఉద్యోగాలు ఇస్తుంది.ప్రపంచం మొత్తం వేగవంతమైన మార్పు దిశగా కదులుతోంది, సింగరేణి కూడా ఆధునీకరణ చెందుతోంది.తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఒక రోల్ మోడల్ గా నిలుస్తుంది.ఈ సందర్భంగా కారుణ్య నియామకాలు అందిస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

## ఘనంగా 66వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురంలో అఖిల భారత యువజన సమాఖ్య( ఏఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన రాష్ట్ర సమితి సభ్యుడు ఘనపరపు ఉపేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... యువత దేశానికి వెన్నుముక్కని సమాజంలో జరిగే అన్యాయాలపై గలమెత్తి నివారించాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్యా ఉపాధి వైద్యం అనే అంశాలపై నిరంతరం పోరాటం చేసే యువజన సంఘానికి చెందిన ప్రతి ఒక్క యువకుడు ఒక మిలిటేట్ నాయకుడిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి , జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్,అఖిల భారత యువజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, వెన్న0 భాస్కర్, మిడకంటి పెద్ద వెంకటరెడ్డి ,గణపరపు నాగయ్య ,గురవయ్య, శ్రీను ,కోటయ్య, నాగయ్య ,యువజన సంఘం సభ్యులు కిరణ్, ఉపేందర్, అఖిల్ ,రమేష్ ,రవి, సాయి, ప్రదీప్ ,సురేందర్ ,మహేష్, రఫీ ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.